ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 05.04.2024 సమయం: 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం విస్మరిస్తోంది కనుక తాము రైతుల తరఫున పోరాటం చేస్తామని ప్రతిపక్ష నాయకుడు BRS అధ్యక్షుడు చంద్రశేఖరరావు చెప్పారు.
2. కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత కారణంగానే తెలంగాణలో నీటి సంక్షోభం నెలకొందని కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆరోపించారు.
3. ఓటర్ల సంఖ్య పెంచేందుకు ఓటర్ దృక్పథంలో మార్పు తీసుకువచ్చేందుకు బూత్ స్థాయిలో కార్యాచరణ ప్రణాళికను అమలు చేసేందుకు సిద్ధం చేయాలని ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ ఎంపిక చేసిన జిల్లాల మున్సిపల్ కమిషనర్లు జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.
4. రానున్న 24 గంటల్లో భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం నల్గొండ సూర్యాపేట మహబూబ్నగర్ నాగర్ కర్నూల్ జిల్లాలో అక్కడక్కడ తీవ్రమైన వేసవి వేడి నెలకొంటుందని వాతావరణ శాఖ తన రోజువారి వాతావరణ నివేదికలో తెలియచేసింది.

KCR:
తాను త్వరలో వందలాది మంది రైతులతో కలిసి మేడిగడ్డ బ్యారేజ్ వద్ద ధర్నా జరపనున్నట్లు ప్రతిపక్ష నాయకుడు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కే చంద్రశేఖర రావు ప్రకటించారు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం విస్మరిస్తోంది కనుక తాము రైతుల తరఫున పోరాటం చేస్తామని ఆయన చెప్పారు కరీంనగర్ రూరల్ మండలంలో మగ్దూం పూర్లో ఈరోజు దెబ్బతిన్న వరి పంటను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడుతూ ఆయన పంట నష్టం ఎదుర్కొన్న రైతుల వెంట BRS ఉంటుందని చెప్పారు. ఆ తర్వాత ఆయన రాజన్న సిరిసిల్ల జిల్లాకి బయలుదేరి వెళ్లారు.

WATER CRISIS:
కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత కారణంగానే తెలంగాణలో నీటి సంక్షోభం నెలకొందని కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ లో ఈరోజు విలేకరులతో మాట్లాడుతూ ఆయన రాష్ట్రంలో తీవ్రమైన నీటి సంక్షోభం ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వం అసమర్థత కారణంగా ప్రజలు ఇక్కట్లు పాలవుతున్నారు అని ఆరోపించారు దేశం మొత్తంలో విద్యుత్ కొరత లేనప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్లే రాష్ట్రంలో విద్యుత్ కోతలు విధిస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు 100 రోజులు గడిచినా ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ప్రజలను మళ్లీ ఓట్లు అడిగేందుకు ఆ పార్టీకి నైతిక హక్కు లేదని ఆయన వ్యాఖ్యానించారు.

NEW ECI- MEETING :
ఓటర్ల సంఖ్య పెంచేందుకు ఓటర్ దృక్పథంలో మార్పు తీసుకువచ్చేందుకు బూత్ స్థాయిలో కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ ఎంపిక చేసిన జిల్లాల మున్సిపల్ కమిషనర్లు జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలకు వేరువేరు వ్యూహాలను రూపొందించాలని లక్షిత ఓటర్ల ప్రకారం ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు జిల్లా ఎన్నికల అధికారులతో

న్యూఢిల్లీలో ఈరోజు సమావేశం జరిపిన సందర్భంగా ఎన్నికల ప్రధాన కమిషనర్ ఈ విషయం తెలిపారు. ఎంపిక చేసిన జిల్లాల మున్సిపల్ కమిషనర్లు జిల్లాల అధికారులు ఈ సదస్సుకు హాజరయ్యారు. 2024 లోక్సభ ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య, పోలింగ్ శాతం పెంచే లక్ష్యంతో 'Low ఓటర్ టర్న్ అవుట్' అనే అంశం పైన ఈ సదస్సు నిర్వహించారు ఎన్నికల్లో పాల్గొనే ఓటర్లు సగర్వంగా తమ ఓటు హక్కు వినియోగించుకునే వాతావరణ సృష్టించాలని ఆయన అధికారులను ఆదేశించారు 215 గ్రామీణ, యాభై ఒక్క పట్టణ పార్లమెంటరీ నియోజకవర్గం వర్గాల్లో ఓటింగ్ శాతం తక్కువ ఉన్నట్లు గుర్తించి అక్కడ ఓటర్లను చేరుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు ఎన్నికల కమిషనర్ చెప్పారు. ఇందుకు త్రిముఖ్య వ్యూహం అనుసరించాలని కూడా ఆయన సూచించారు. తెలంగాణతో సహా ఏడు రాష్ట్రాల ఎన్నికల ప్రధాన అధికారులు హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్లు ఈ సదస్సుకి హాజరయ్యారు

JAGJIVAN RAM:

మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగజీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా ఈరోజు అనేక కార్యక్రమాలు జరిగాయి. సమాజంలో అణచివేతకు గురైన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలను పలువురు స్మరించుకున్నారు. కేంద్ర మంత్రి తెలంగాణ బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి హైదరాబాద్ నిజాం కాలేజ్ సమీపంలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన దళిత కుటుంబంలో జన్మించిన బాబు జగజీవన్ రామ్ దేశంలో ఎమర్జెన్సీ ఉన్న సమయంలో ముఖ్యంగా అసమానమైన సేవలు అందించాలని కొనియాడారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా స్థానిక ఐడిఓసి కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వనపర్తి

జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో డా. బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలకు ఎస్.పి. సురేష్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు హాజరయ్యారు.

DIED:

దూరదర్శన్ న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ మృతి పట్ల - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, తెలంగాణా మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు సంతాపం వ్యక్తం చేశారు. తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో - ఆరేళ్ల పాటు సాగిన "ప్రజలతో ముఖ్యమంత్రి" కార్యక్రమంలో శాంతి స్వరూప్ తో కలిసి పాల్గొన్న రోజులను - చంద్రబాబు నాయుడు - గుర్తు చేసుకున్నారు. హైదరాబాద్ లో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శాంతి స్వరూప ఈ ఉదయం మరణించారు, ఆయన వయసు 75 సంవత్సరాలు. తెలుగు టీవీ చరిత్రలో తొలిసారి 1983 నవంబర్, 14వ తేదీ బాలల దినోత్సవం రోజున దూరదర్శన్ చానల్ లో ప్రసారమైన వార్తలను శాంతి స్వరూప్ లైవ్ లో చదివి వినిపించారు, 2011 లో పదవీ విరమణ చేసే వరకూ ఆయన వార్తలు చదివారు. తెలుగు ప్రసార రంగంలో తనదైన స్థానాన్ని సృష్టించుకున్న తొలి తరం టీవీ న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ కు జీవన సాఫల్య పురస్కారాలు లభించాయి.

HEATWAVE:

రానున్న 24 గంటల్లో భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం నల్గొండ సూర్యాపేట మహబూబ్నగర్ నాగర్ కర్నూల్ జిల్లాలో అక్కడక్కడ తీవ్రమైన వేసవి వేడి నెలకొంటుందని వాతావరణ శాఖ తన రోజువారి వాతావరణ నివేదికలో తెలియచేసింది. రానున్న 48 గంటల్లో తెలంగాణలో పొడి వాతావరణం నెలకొంటుందని కూడా వాతావరణ శాఖ చెప్పింది. ఆదిలాబాద్ కొమరం భీమ్ ఆసిఫాబాద్ మంచిర్యాల నిర్మల్ నిజామాబాద్ జగిత్యాల రాజన్న సిరిసిల్ల కామారెడ్డి జిల్లాల్లో

రానున్న 24 గంటల్లో ఉరుములు మెరుపులతో కూడిన జల్లులు కురవచ్చు ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.

ELEPHANT:

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని పెంచికలపేట మండలంలో కమ్మర్ గావ్ గ్రామం వద్ద అటవీ ప్రాంతంలో 24 గంటల వ్యవధిలో ఇద్దరు రైతులను హతమార్చిన ఏనుగు మరోసారి పల్లె ప్రకృతి వనం వద్ద కనిపించిందని స్థానికులు తెలియజేశారు. రాత్రిపూట కనీసం 20 కిలోమీటర్లు ప్రయాణించి వివిధ గ్రామాల ద్వారా ప్రయాణించి ఈ ఏనుగు కమ్మర్ గౌన్ చేరుకుందని భావిస్తున్నారు ఇద్దరు అటవీ అధికారులు ఈ ఏనుగు వెంట ఉండి దాని కదలికలను గమనిస్తున్నారు. ఈ ఏనుగు ప్రాణహిత నదిని దాటి నంది గ్రామం వద్ద మహారాష్ట్రకి తిరిగి పడుతుందని అంచనా వేస్తున్నారు. ఆరుగురు నిపుణుల బృందం మహారాష్ట్ర నుంచి వచ్చి ఏనుగును అడవిలోకి తిరిగి తీసుకో వెళ్ళేందుకు ప్రయత్నాలు చేస్తోంది.

BJP:

ఎన్నిక సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విస్మరించిందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు... మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డీకే అరుణ విమర్శించారు.. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో నిర్వహించిన బిజెపి రైతు దీక్షలో ఆమె పాల్గొని ప్రసంగించారు. బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి నిర్మల్ జిల్లా కేంద్రం లో బీజేపీ రైతు సత్య గ్రహ దీక్ష లో పాల్గొని ప్రభుత్వం పై విమర్శలు చేశారు. బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు వరంగల్ పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

Medak:

మెదక్ జిల్లా లోక్ సభ ఎన్నికల పోలింగ్ లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు)కు ప్రత్యామ్నాయంగా 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి కలిగి ఉండాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. స్థానిక ఐ.డి.ఓసి కార్యాలయంలో Sveep కార్యక్రమంలో భాగంగా పోలింగ్ కేంద్రంలో గుర్తింపు ధ్రువీకరణ ఉపయోగపడే వాల్ పోస్టర్స్ ను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు.

MLC:

జనగామ జిల్లాలోని 12 మండలాల పరిధిలో ఉన్న పట్టభద్ర ఓటర్లకు సంబంధించిన జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. వరంగల్ నల్లగొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలోఎలక్షన్ కమిషన్ ఓటర్ల జాబితాను సిద్ధం చేసింది. ఎలక్షన్ కమిషన్ ఓటర్ల తుది జాబితాను విడుదల చేయగా జిల్లా వ్యాప్తంగా మొత్తంగా 23,320 మంది పట్టభద్రులు ఉన్నట్లు లెక్క తేలింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కోసం జనగామ జిల్లా వ్యాప్తంగా 27 పోలింగ్ కేంద్రాలను అధికారులు సిద్ధం చేశారు.

JANGAON:

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జనగామ జిల్లా లో ఏర్పాటుచేసిన 6 పోలీస్ చెక్ పోస్టులను ఎత్తివేశారు. ఎన్నికలవేళ అక్రమ నగదు, మద్యాన్ని అడ్డుకునేందుకు మొత్తం ఆరు చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశారు. ఇంకా ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించనందున ఆయా చెక్పోస్టులను ఎత్తివేలంటూ ఎన్నికల సంఘం ఆదేశాలను జారీ చేసింది. ఎన్నికల కమిషన్

ఆదేశాల మేరకు చెక్ పోస్టులను తాత్కాలికంగా ఎత్తివేస్తున్నట్లు జనగామ వెస్ట్ జోన్ డిసిపి సీతారాం ఈరోజు తెలిపారు.

WARANGAL:

వరంగల్ జిల్లా కాకతీయ మెగా జౌళి పార్క్ కోసం స్థలం ఇచ్చిన గీసుకొండ మండలం శాయంపేటకు చెందిన రైతుకు రెవిన్యూ శాఖ తగిన మొత్తంలో నష్టపరిహారం చెల్లించని కారణంగా వరంగల్ ఆర్డిఓ ఆస్తులను జప్తు చేయాలని భూసేకరణ, పునరావాస, పునర్నిర్మాణ మండలి తీర్పునిచ్చింది.

KHAMMAM :

త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని వుమ్మడి ఖమ్మం జిల్లా త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ ప్రత్యేక అధికారి, ప్రభుత్వ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్ అన్నారు. ఈ రోజు ఖమ్మం లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు.

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 5th APRIL, 2024**
**SDP :HR** **PAGE NO: 01**

**KISHAN REDDY:** Union Minister and Telangana BJP President Kishan Reddy underscored Prime Minister Narendra Modi's ambition to elevate India to the position of the world's third-largest economy. During an election campaign in Amberpet under Secunderabad Parliamentary Constituency today, Reddy touched upon several themes, including the importance of voting rights, electoral procedures. Reddy stressed on the significance of voting as a fundamental right he cited Dr Abdul Kalam's advocacy for voting rights. He commended the contributions of the Arya Vaishya community to the society. The Union Minister

criticized Congress's stance on the Ram temple issue. He praised Narendra Modi's dedication to constructing the Ram Mandir. SHANKAR

**DIED:** Renowned Telugu news reader Shanti Swarup breathed his last at a Corporate hospital this morning today while undergoing treatment for heart-related ailments. He was 75 years old and is survived by his wife and two sons. Swarup was admitted to the hospital two days ago following a heart attack and succumbed to his condition this morning. Shanti Swarup was a trailblazer in Telugu news broadcasting, being the first Telugu news reader. His legacy is marked by a decade of dedicated service, notably delivering news without the aid of a teleprompter. He commenced his career with Doordarshan in November 1983, where he continued until his retirement in 2011. In recognition of his contributions, he was honoured with the Lifetime Achievement Award for News Reading. Chief Minister Revanth Reddy expressed condolences describing Shanti Swarup as a first-generation newsreader who left a lasting impact on Telugu broadcasting. Since 1983, Shanti Swaroop has been a prominent figure in Telugu news reading. 13 DESK

**HEATWAVE:** Heatwave conditions are likely to prevail at isolated pockets in Bhadradri Kothagudem, Khammam, Nalgonda, Suryapet, Mahabubnagar, Nagarkurnool districts of State during the next 24 hours, Meteorological Centre said in its daily weather report today said dry weather is very likely to prevail over Telangana during the next 48 hours. Thunderstorms accompanied by lightning and gusty wind is likely to occur at isolated places in Adilabad, KomaramBheem Asifabad, Mancherial, Nirmal, Nizamabad, Jagityal, Rajanna Sirsilla, Kamareddy districts of Telangana on Sunday. 8 PN



**NEW ECI- MEETING** : Chief Election Commissioner Rajiv Kumar has directed Municipal Commissioners and District Election Officers from select districts to

prepare a booth wise action plan for enhanced voter participation and behaviour change. He also asked them to prepare different strategies for urban and rural areas and plan interventions accordingly for different targeted audiences. The Chief Election Commissioner, CEC, said this while chairing the Election Commission meeting with Municipal Commissioners and District Election Officers from select districts in New Delhi today. The 'Conference on Low Voter Turnout' was held to increase voter turnout in 2024 Lok Sabha Elections. The CEC urged the authorities to act in a manner that instils pride among the voters in participating in the democratic festivities. He also called for a movement in which people are self-motivated to vote. Kumar said that 215 Rural and 51 Urban Parliamentary Constituencies with low voter turnout have been identified to reach out to voters in targeted manner. For this, he emphasized on a three pronged strategy which include providing facilitation at polling stations like queue management, targeted outreach and communication and involvement of critical stakeholders, local icons and youth influencers to persuade people to come to polling stations. The Conference was attended by Municipal Commissioners of Hyderabad and CEO of 7 States including Telangana. NSD 19

**RBI-POLICY:** Reserve Bank of India's Monetary Policy Committee kept repo rate unchanged for 7th time in a row. RBI Governor Shaktikanta Das today announced Monetary Policy statement and kept Repo rate at 6.5%. He said, in current Financial Year Real GDP rate is expected at 7 per cent while CPI inflation at 4.5 percent. Mr. Das said, India's foreign exchange reserves reached an all-time high of $ 645.6 Billion as of March 29, 2024. Global trade is expected to improve in 2024 but remain below average, he added. On domestic front Governor said, demand is increasing in rural areas, the unorganized sector is improving and investment is increasing. About international scenario he said, Geopolitical

conditions and high levels of public debt in emerging economies are of great concern. NSD 11



**UGC-TELEMANAS:** University Grants Commission has instructed all higher educational institutions to create awareness among the students about the availability of toll-free mental health helpline. The commission, in a circular to all the vice-chancellors of universities and principles of all colleges, noted that Health Ministry's Tele-MANAS mental health helpline has performed commendably well since its launch and it further needs to be popularised amongst the masses. Tele Mental Health Assurance and Networking (Tele MANAS) 24x7 initiative was launched by the Union Ministry of Health and Family Welfare on World Mental Health Day in 2022. NSD 9

**ELEPHANT:** The rogue wild elephant, which killed two farmers in a gap of 24 hours, was reportedly sighted at Palleprakriti Vanam on the outskirts of a forest fringe village Kammargaon village in Penchikalpet mandal early today, panicking the locals. The pachyderm was suspected to have reached Kammargaon by crossing Lodpalli Yellur, Mereguda, Kothaguda, Agarguda villages at night, covering a distance of at least 20 kilometers. It was being trailed by two forest beat officers. The officials predicted that it would return to Maharashtra by crossing the Pranahita river at Nandigaon village soon.. Footprints of the animal were recorded at the field where it trampled to death a farmer. A team of six experts in chasing the elephant was brought from Maharashtra to drive away the tusker. PTC/MC10

**WATER CRISIS:** Union Minister and BJP State president Kishan Reddy alleged that Telangana was witnessing water crisis due to the inefficiency of the Congress government. Addressing a press conference in Hyderabad today, Kishan Reddy

alleged that though the State was witnessing a severe water crisis, the State government was not taking steps to resolve the issue. He said in the State is suffering due to the inefficiency of the government. The union Minister said there was no shortage of power in the entire country, but due to the inefficiency of the Congress government power outages were taking place in the State. Kishan Reddy said Congress government failed to implement Six Guarantees in the State even after 100 days, And it has no moral right to seek votes from the people. PN10



**JAGJIVAN RAM:** Former Deputy Prime Minister Babu Jagjivan Ram 117th birth anniversary was held today across the State. Several programmes were held eulogising Babu Jagjivan Ram's contribution to the welfare of society particularly to the down trodden. Union Minister and Telangana BJP President Kishan Reddy paid homage to the statue of Babu Jagjivan Ram at Nizam College Grounds on the occasion of his birth anniversary. Speaking to the media on the occasion, The union Minister recalled the pivotal role played by Ram in serving the nation. Born into the Dalit community, Babu Jagjivan Ram demonstrated exceptional service to the country, notably during the tumultuous period of 1977. SDP 9

**KCR:**Leader of Opposition and BRS party president Chandrashekhar Rao said he would stage a dharna at the Medigadda Barrage along with hundreds of farmers soon. He said the BRS would fight on behalf of the farming community as the present Congress government failed to work for farmers. Interacting with farmers after inspecting damaged paddy crops in Mugdumpur of Karimnagar rural mandal today, he advised the ryots not to be worried and to be courageous since the BRS would always be with them. Chandrashekhar Rao went around the withered paddy

fields and also enquired with them on the extent of crop sowed in the area, availability of water sources and reasons for withering of the crop. PTC/KMN

**HEADLINES:**

1. Leader of Opposition and BRS president Chandrashekhar Rao says he would stage a dharna at the Medigadda Barrage along with hundreds of farmers soon.
2. Union Minister and BJP State president Kishan Reddy allege State is witnessing water crisis due to the inefficiency of Congress government.
3. Chief Election Commissioner Rajiv Kumar directs Municipal Commissioners and District Election Officers to prepare a booth wise action plan for enhanced voter participation and behaviour change.
4. Heatwave conditions are likely to prevail at isolated pockets in Bhadradri Kothagudem, Khammam, Nalgonda, Suryapet, Mahabubnagar, Nagarkurnool districts of State during the next 24 hours.



**ORDER**

KCR – WATER CRISIS – NEW ECI MEETING – RBI POLICY - -

**BREAK**

– KISHAN REDDY – DIED – JAGJIV RAM- HEATWAVE - ELEPHANT – UGU TELEMANAS – OTHER ITEMS IF ANY….